ప్రజాశక్తి

సోమవారం 3 ఫిబ్రవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కామ్రేడ్స్ 'పోరాట' మథనం



మహాసభలో చర్చల సారాంశాన్ని ఆసక్తిగా వింటున్న నాయకులు

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) నాయకత్వం పోరాటాల మధనం చేస్తోంది..రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన ఆపార్టీ అగ్రనేతలు, క్షేత్ర స్థాయి నాయకత్వం ప్రజా సమస్యలపై జరిగిన పోరాటాలను సమీక్షించారు. రాబోయే కాలంలో ఏయే సమస్యలపై ఏలాంటి పోరాటాలు నిర్వహించాలనే విషయంపై చర్చిస్తున్నారు. రెండు రోజులపాటు సీతారాం ఏచూరి నగర్ (అనిల్ గార్డెన్)లో జరుగుతోన్న ఆపార్టీ రాష్ట్ర మహాసభల్లో ఆదివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు చర్చలు జరిపారు. ప్రభుత్వాల ధమనకాండ..ప్రజా స్పందన..పార్టీ , ప్రజా సంఘాలు నిర్వహించిన పోరాటాలు.. విజయాలు..అంశాలపై సభలో వివరించారు. అనేక ప్రజా సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. నేటితో మహాసభలు ముగియనున్నాయి. నేడు నగరంలో సిపిఎం శ్రేణులు భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్. ఎంఎ బేబి, రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొననున్నారు.

- ప్రజా సమస్యలపై లోతైన అధ్యయనం
- క్షేత్ర స్థాయి ఉద్యమాల సమీక్ష
- భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళిక
- నేడు నూతన నాయకత్వం ఎన్నిక
- భారీ ప్రదర్శన. బహిరంగసభ
- బృందాకరత్ రాక



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజా సమస్యలపై నిరతంర పోరాటాలు నిర్వహించే సిపిఎం పోరాటాలకు మరింత పదును పెట్టనుంది. నగరంలో జరుగుతోన్న మహాసభలు అందుకు వేదికయ్యాయి. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు ఐదు వందల మంది ప్రతినిధులు హాజరయ్యారు. పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబి,. బివి రాఘవులు, అరుణ కుమార్‌తోపాటు, రాష్ట్ర అగ్రనేతలు సభలో జరుగుతోన్న చర్చలు, తీర్మా నాలు, పోరాటాలను పరిశీలిస్తున్నారు. ఆదివారం రాష్ట్ర వ్యాపితం ఆపార్టీ నిర్వహించిన విరోచిత పోరాటాలు,. సాధించిన విజయాలను వివిధ జిల్లాల ప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. విశాఖ పట్నం ఉక్కు పరిశ్రమల దీర్ఘకాల పో రాటాలు, నాయ కులు, కార్య కర్తల కృషి, మన్యంలో జరుగు తోన్న ఆందోళనలు సాధించిన విజయాలనం, అంగన్ వాడీలు, అశాలు, యువజన, విద్యార్థులు, మహిళల సమస్యలు ప్రజా సం ఘాలు నిర్వహిం చిన పోరా టాలు, నెల్లూరు జిల్లాలో జరిగిన ఎపి జెన్కో ధర్మల్ విద్యుత్ ప్రయి వేటీకరణ పోరాటం, కృష్ణ పట్నం కంటైనర్ టెర్మినల్ కోసం సాగుతోన్న ఆందో ళనలు, మున్సిపల్ వర్కర్లతోపాటు నూతన ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు , రాష్ట్రంలో కార్మికులు, కర్షకులు, ఎదుర్కొం టున్న సమస్యలపైనా చర్చలు జరిపారు .ప్రధానమైన సమస్యలపై మహాసభ తీర్మానం చేసింది. రానున్న మూడేళ్లలో రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై ఉద్యమాలకు రూపకల్పన చేశారు.

ప్రభుత్వాలకు విజ్ఞప్తులు,హెచ్చరిక..!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విదానాలపై మహాసభ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను హామలు చేయాలని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ▶ 2లో



పుచ్చలపల్లి సుందరయ్య స్వగ్రామం అలగానిపాడులో పర్యటిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ. బేబి



విఆర్‌సిలో నేడు జరగనున్న బహిరంగ సభ వేదిక నమూనా



గన్నవరం విమానాశ్రయంలో బృందాకరత్‌కు స్వాగతం పలుకుతున్న పద్మనాభయ్య, కటికాల వెంకటేశ్వర్లు

దళితుల్లో రాజకీయ చైతన్యం పెరగాలి

ప్రజాశక్తి-కందుకూరు

దళితుల్లో రాజకీయ చైతన్యం పెరగాల్సిన అవసరముందని విశ్రాంత ఐఎఎస్ జిఎస్ఆర్‌కెఆర్ విజయకుమార్ పేర్కొన్నారు. పూలే, అంబెడ్కర్ యువజన సంఘాల సమాఖ్య అధ్వర్యంలో అంబేడ్కరిజం, అధ్యయన తరగతులు ఆదివారం జనార్ధన్ స్వామి, కళ్యాణ మండపంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ధన్యాసి మాల్యాద్రి అధ్యక్షత న జరిగిన సమావేశంలో విజయకుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ రిజం అంటే చైతన్యం .బానిసలు గా బ్రతుకుతున్న దళిత బహుజనుల్లో రాజకీయ చైతన్యం నింపి అధికారంలోకి రావాలన్నారు. అప్పుడే పేదలు జీవితాలలో మార్పు వస్తుందని అదే డాక్టర్ బాబా సాహెబ్ కోరుకున్న కల అని ఆ కలల సాకారం కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ లందరూ ఒక్కతాటి మీదకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలు ప్రజాజ స్వామిక వాదులు మేధావులు బుద్ధకోటి, అడ్వకేట్ చార్వాక, కేశవ,దమ్ము వెంకట్ ఉన్నారు.



మాట్లాడుతున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్

అధికారం శాశ్వతం కాదు..

తప్పు చేసేవారిని వదలం -మాజీ మంత్రి 'కాకాణి' హెచ్చరిక



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి 'కాకాణి'

ప్రజాశక్తి-నెల్లూరు

అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు.. తప్పు చేసిన అధికారులను వదిలే ప్రసక్తే లేదని, నగరంలో వైసిపి నాయకుడు భవనాన్ని కూల్చి వేయడం వల్ల మంత్రి నారాయణతో పాటు టిడిపి అప్రతిష్ట మూట కట్టుకుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఆదివారం ఆయన నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. బాలాజీనగర్ ప్రాంతంలోని వైసిపి నాయకుడు బాలకష్ణారెడ్డి భవనాన్ని కార్పోరేషన్ అధికారులు కూల్చి వేయడం దుర్మార్గమని, బాలకష్ణారెడ్డి భవనాన్ని కూల్చివేయడం వెనకాల నెల్లూరు నగర కమిషనర్ అన్యాయంగా వ్యవహరిం చారన్నారు. దీనిపై తాము న్యాయ స్థానాన్ని ఆశ్రయించామన్నారు. 5న కమిషనర్ స్వయంగా కోర్టుకు హాజరుకావాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.న్యాయస్థానంలో హాజరు కాకుండా ఆయన కోర్టు ఆదేశాల నుఉల్లంఘించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బాలకష్ణారెడ్డి భవనాన్ని కులదోసారని, నెల్లూరు నగర కమిషనర్ ను ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదన్నారు. మంత్రి నారాయణ మాటలు వినడం వల్ల కోర్టులో కమిషనర్ నిల బడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నగరంలో ఇంకో కమిషనర్ అయితే రాజీనామా చేసి వెళ్లిపోయేవారన్నారు. మంత్రి నారాయణ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నారన్నారు. అందులో భాగంగా వైసిపి కి అనుకూలంగా వ్యవహరిస్తున్న నేతలు, అనుచరులపైదాడులు చేస్తు న్నారన్నారు. మంత్రి నారాయణ ఎన్ని రోజులు రాజకీయాల్లో ఉంటారో తెలియదని, గత 50 ఏళ్లుగా అక్కడ బాలకష్ణారెడ్డి కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారన్నారు. మంత్రి ▶ 2లో

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నేషనల్ హైవే 167 బి రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డుగా ఉన్నటువంటి లైన్ ను తొలగించే క్రమంలో ఓగూరు వద్ద ఉండే 33/11 కెవి సబ్ స్టేషన్‌లో ఉదయం 09:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 03:30 వరకు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు కందుకూరు రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ టిబి నరసిహం తెలిపారు. ఆ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటు వంటి ఓగూరు, పలుకూరు, పంట వారి పాలెం,పత్తిపాటి వారి పాలెం, రెడ్డిపాలెం, వెంకన్న పాలెం,ఉన్నం వారి పాలెం, గని గుంట , దివి వారి పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారన్నారు. విని యోగ దారులు గుర్తించి సహకరించాలని కోరారు.



వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని అలా వారి కళ్యాణ మండపంలో అల్లు శ్రీనివాసరావు కుమార్తె శ్రీలేఖ, శ్రీహరి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. పట్టణంలోని టి.టి.డి కళ్యాణ మండపం నందు దివి కష్ణయ్య కుమారుడు అచ్యుత్ కుమార్, పవిత్ర వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదిం చారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు

సిఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివద్ధి సంక్షేమ పథకాలతో పరుగులు పెట్టిస్తున్నారని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఓ.వి రోడ్డు మాల్యాద్రి కాలనీ వద్ద నుంచి మహాదేవపురం గ్రామం వరకు 1.20 లక్షల రూపాయలతో నిర్మించే బి.టి రోడ్డుకు, పలుకూరు అడ్డ రోడ్డు వద్ద నుంచి పలుకూరు గ్రామం వరకు నిర్మించే బి.టి రోడ్డుకు శంకుస్థాపన ఆదివారం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, వీధిలైట్లు తదితర మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ తెలిపారు. కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, బొద్దులూరి కొండలరావు, చిట్టా హరికష్ణ, అల్లం వెంకటేశ్వర్లు, రాయపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

'బిఆర్ ఆక్స్‌ఫర్డ్'లో ఘనంగా సరస్వతి పూజ

ప్రజాశక్తి-కందుకూరు

బిఆర్ అక్స్‌ఫర్డ్ జూనియర్ కాలేజ్ మాచవరం రోడ్డు,ఎంసెట్ క్యాంపస్‌లో ఆదివారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ జరిగింది. కాలేజ్ డైరెక్టర్ బెజవాడ నరేంద్ర బాబు విద్యార్థుల సమక్షంలో సరస్వతీ దేవి పూజను నిర్వహించారు. అక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బాల భాస్కర రావు, ప్రిన్సిపాల్స్ షావుల్ హమీద్,ఇర్ఫాన్, తదితర కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..



సరస్వతీ పూజకు హాజరైన విద్యార్థులు

అధికారం శాశ్వతం కాదు..

మొదటి పేజీ తరువాయి

గతంలో కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు బాలకష్ణారెడ్డి నివాసం అక్కడున్న సంగతి నారాయణకు తెలియదా అని ప్రశ్నించారు. ఖాళీ స్థలాల్లో యజమానులు పన్ను చెల్లించకపోతే నగర కమీషనర్ అక్కడ ఆ భూమిని స్వాధీనం చేసుకుందామని బోర్డులను పెట్టడం దుర్మార్గమన్నారు.

కామ్రేడ్స్ 'పోరాట' మథనం



మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు

మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన సూపర్ సిక్స్, ఇతర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసింది. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేసి, స్మార్ట్ మీటర్లు ఆపాలని, అదాని ఒప్పందం రద్దు చేయాలని, ఎపి సమాగ్రాభివృద్ధికి బడ్జెట్‌లో నిదులు కేటాయించాలని, సమగ్ర భూ పంపిణీ ద్వార పేదరిక నిర్మూలన చేయాలని, అందరికీ ఇళ్లు, పట్టాలు ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్రమే నడపాలని, కార్మికలకు కనీసవేతనాలు పెంచి, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెనుక బడిన ప్రాంతాల పట్ల కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వీడి, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, నిత్యావసర ధరలు నియంత్రించి, ప్రజా పంపిణీ ద్వార 14 రకాల వస్తువులు అందించాలని, విద్యా రంగానికి నిధులు పెంచాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించాలని, రైతులకు కనీస మద్దతు దర కల్పించాలని, పెట్టబడి సాయం అందించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రక్షణ కోసం సమగ్ర చట్టం చేయాలన్నారు.

పొదుపు సంఘాలకు సక్రమంగా రుణాలిచ్చి, మహిళలకు ఉపాధి చూపాలని, మెక్రో ఫైనాన్స్ లోన్ యాప్ నుంచి రక్షణ కల్పించాలని, దళితులపై దాడులు అరికట్టాలని, సభ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ఆదివాసీ ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వ సమగ్ర పథకాన్ని రూపొందించి, అమలు చేయాలన్నారు. వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని, స్థానిక సంస్థలకు నిధులిచ్చి, అధికారాలు కల్పించాలని, 33 సమస్యలపై మహాసభలో తీర్మానం చేసింది. అమలు చేయకపోతే తీవ్రమైన ప్రజా పోరాటాల తప్పవని హెచ్చరించింది.



జనసమీకరణపై చర్చిస్తున్న సిపిఎం నగర కమిటీ నాయకులు



బారికేడ్లు వితరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా మర్రిపాడు సెంటర్లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ కె.శ్రీనివాసరావు తెలియజేశారు. అందులో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు మర్రిపాడు గ్రామానికి చెందిన స్టీల్, సిమెంటు వ్యాపారి సోమల నాగిరెడ్డి ఉదార స్వభావంతో తయారు చేయించిన ఆరు ట్రాఫిక్ బారికేడ్లను సిఐ గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నెల్లూరు, ముంబై, విజయవాడ, ఏర్పేడు జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ఎస్ఐ శ్రీనివాసరావు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఎస్ఐ, సిబ్బంది సహకారంతో వ్యాపారవేత్తతో మాట్లాడి ప్రమాదాల నివారణకు బారికేడ్లను, పోలీస్ స్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్దడంతో ఎస్ఐను సిఐ అభినందించారు. అలాగే నందవరం డిసిపల్లి రహదారులపై ప్రమాదాల నివారణకు బారికేడ్లను వితరణ చేసే దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. మర్రిపాడు బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ మార్కును ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలు నివారించవచ్చున్నారు. బారికేడ్లను వితరణ చేసిన దాతను సిఐ, ఎస్ఐ ఘనంగా సన్మానించారు.

గూడు, వసతి కల్పించండి సారూ..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



తల దాచుకొనేందుకు సరైన గృహ వసతి లేక ఇబ్బందులు పడుతున్న తమకు శాశ్వత వసతి కల్పించాలంటూ నిరుపేద గిరిజనులు సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గిరిజనుల ఆవేదన మేరకు వివరా ల మేరకు.. 50 ఏళ్లకుపైగా మండలంలోని కొత్తకోడూరు వెళ్లే పారుదల కాలువ కట్టపై నివసిస్తున్న 70 నిరుపేద గిరిజన, చల్లా యానాదుల కు టుంబాలను గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీలో రవీంద్రపురం కాలువ కట్ట ప్రాంతానికి తరలిం చారు. వీరికి పక్కా ఇళ్ల లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అంతేకాకుండ కనీస మౌలిక వసతులకు కూడా నోచుకోక పోవడంతో ఈ నిరుపేదలు దుర్భర జీవనం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో వర్షా కాలంలో తడుస్తూ, వేసవి కాలంలో ఎం డుతూ వీరు పడిన బాధలు వర్ణణాతీతంగా మారాయి. వర్షానికి తడుస్తూ, ఆహారం వండుకునే పరిస్థితి లేక గిరిజనులు ఎదుర్కొ ంటున్న ఇబ్బందులకు చలించిపోయిన స్థానిక తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరబోయిన గంగా ధర్ తన సొంత నిధులు వెచ్చించి మట్టి తోలించారు. అంతే కాకుండా పూరి పాకాలపై కప్పుకునేందుకు పట్టలు ఇచ్చి ఆదుకున్నారు. జనసేన నాయకులు బొబ్బే పల్లి సురేష్ నాయుడు కూడా బోజన వసతి ఏర్పాటు చేశారు. గిరిజనుల సంక్షేమం కోసం విశిష్ట కృషి చేస్తున్న శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించి తాత్కాలిక పూరి గుడిసెల్లో దుర్భర జీవనాన్ని గడుపు తున్న తమకు శాశ్వత గృహ వసతి, బడి, గుడి కల్పిం చాలని ఆదుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి

ప్రజాశక్తి-కోవూరు



బహుమతి అందజేస్తున్న ఎస్ఐ రంగనాథ్‌గౌడ్

ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులే ప్రభుత్వ ఉద్యోగలు సాధించగలుగు తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి బాబురావు తెలిపారు. కోవూరు పట్టణంలో ఉన్న టిఎన్‌సి ప్రభుత్వ జూనియర్ కళాశాల 53వ వార్షికోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ సికిందర్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా డిఇఒ మధుబాబు, ఎస్ఐ రంగనాథ్ గౌడ్, కళాశాల విద్యా కమిటీ చైర్మన్ శాలిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదువుల తల్లి సరస్వతీ దేవి పటానికి పూజలు నిర్వహించి అనంతరం దీప ప్రజ్వలన చేశారు. ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు దాతర దాతల సత్కారంత ో బహుమతి ప్రదానం చేశారు. అనంతరం డిఇఒ మధుబాబు మాట్లాడుతూ ఉత్తీర్ణతలు గాని అకాడమిక్ ఆల్ రౌండ్ డెవలప్మెంట్ లో గాని ఇంట్లో ఈ కళాశాల దూసుకు వెళ్తుందని కొనియాడారు. ప్రయివేట్ కళాశాలలో మంచి ఉత్తీర్ణత కోసం విద్యార్థులపై చాలా ఒత్తిడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఎలాంటి ఒత్తిడి లేకపోయినా మంచి మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల పేర్లు నిలబెడుతున్నారని కొనియాడారు. ఎస్ఐ రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నందుకు చింతించాల్సిన అవసరం లేదని విద్యార్థులకు తెలియజేశారు. మేమందరం ప్రభుత్వ కళాశాలలో చదివిన వారమైన తెలిపారు. మీరు ఏదైనా సాధించాలని అనుకుంటే ఒక పట్టుదల అనేది ఉండాలని సూచించారు. మొబైల్లో సైబర్ నేరగాల విషయంపై విద్యార్థులకు పలు సూచనలను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథు లను ఆశాల సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టిఎన్‌సి కళాశాల, జేబీఆర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కోవూరు



పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని, దీనిని సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారిణి పి.శోభారాణి అన్నారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో కోవూరు కావలి, నెల్లూరు ఎఎస్ డబ్ల్యూఒ పరిధిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పునశ్చరణ అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సమయం కొంతే ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గీతాంజలి కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా చొరవ తీసుకుని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ చేయడం అభినందనీయమని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు మొత్తం నూరుశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎల్బీఎల్ఎన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల ఇటువంటి విద్యార్థులకు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఒక వేదిక కావడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. తమ కళాశాలలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు కేవలం చదువే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు, క్రీడల పట్ల ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు. వసతి గృహంలో చదువుతున్న ప్రతి విద్యార్థి తాను అత్యధిక మార్కులతో సాధించాలనే పట్టుదల కలిగి ఇటు పాఠశాలకు, అటు వసతి గృహానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోవూరు ఏఎస్ఐడబ్ల్యూ పి. తిరుపతయ్య, నెల్లూరు కె. పాజరత్తయ్య, విజయ్‌కుమార్, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సైకాలజిస్టు కె. కష్ణయ్య, నారాయణ, అహ్మద్ బాషా, పవన్, కోవూరు, కావలి, నెల్లూరు సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సంబంధించిన సంక్షేమాధికారులు ఉన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

2025 డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా టిడిపి నాయకులు, కిమ్స్ వైద్యశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు స్వగృహంలో కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 సంవత్సరం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాజామియ్యా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టి. గిరినాయుడు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ఎటువంటి క్వాలిఫికేషన్ లేకపోయినా వారి అనుభ వైద్యంతో గ్రామీణ, రూరల్ ప్రాంత ప్రజలకు వైద్యసేవలందించడం అభినందనీయమన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సకాలంలో ప్రాథమిక వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు తీసుకెళ్లే వరకు బాధితులకు తోడుగా ఉంటారన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి ప్రాణాలు కాపాడే దానిలో గ్రామీణ వైద్యులు మొదటిగా నిలుస్తారని ఆయన కొనియాడారు. అందుకనే గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి, కమ్యూనిటీ పారామెడికి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరూ సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ అని కొనియాడారు. తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామీణ వైద్యులకు మంచి గుర్తింపుని ఇవ్వడానికి ఆయన శక్తివంచన లేకుండా కషి చేస్తానని తెలియజేశారు. అనంతరం డైరీని ఆవిష్కరించారు. చివరగా కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు టి.గిరినాయుడికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షులు డా . సిరాజ్, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరి . కేశవ చౌదరి ప్రధాన కార్యదర్శి భాను కిరణ్,ఉపాధ్యక్షులు- దశకంటది శర్మ (చిన్న), సయ్యద్. ఖాజామొహిద్దీన్, చాంద్ బాషా,సమా చార ప్రచార కార్యదర్శి ఏ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన సభ్యులు

కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-నెల్లూరు

ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రెజరీ ఉద్యోగుల సంఘం కార్యవర్గానికి నగరంలోని ట్రెజరీ కార్యాలయంలో ఆదివారం ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికలకు అధికారిగా ఏపీ ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు వ్యవహరిం చారు.అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా బి. సతీష్ విజయవాడ, ఎస్.ఆంజనేయులు (గుంటూరు) వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రెజరీ ఉద్యోగులందరూ పాల్గొన్నారు. ఎన్నికల కార్యక్రమం అనంతరం ఎన్నికల అధికారి మన్నేపల్లి పెంచలరావు పి.కిరణ్ కుమార్ ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ట్రెజరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గా పి కిరణ్ కుమార్, సహాధ్యక్షులు సయ్యద్ వహీదుద్దీన్ రహమాన్, వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ కొండూరు మమత, తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు.



కావలిలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి

నగరంలోని తుపాన్ నగర్లోని సంయుక్తసేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కావలి పట్టణం ఇందిరా నగర్.నివాసులు వడ్డి.వెంకటేష్-సంతోషం దంపతులు వృత్తి రీత్యా హైదరాబాదులో నివసిస్తున్న వారి కుమారుడు వడ్డి.చైతన్య పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపా ధ్యాయులు, సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు పిఐ జాఫర్ ఖాన్, దాతలు వడ్డి. వెంకటేష్, సంస్థ వ్యవస్థాపక అధ్య క్షుడు సురేంద్ర దాత కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

ఘనంగా క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-కావలి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) ఆధ్వర్యంలో స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాల ఆవరణలో డాక్టర్ పుచ్చలపల్లి రామచ ంద్రారెడ్డి వైజ్ఞానిక ప్రాంగణం"లో ఆదివారం ఐఎంఎ 19వ వార్షిక సైన్స్ క్విజ్ పోటీలు ఘనంగా జరిగాయి. అధ్యక్ష, కార్యదర్శి, కోశాధి కారులు డాక్టర్లు కె.సుబ్బారావు, శివప్రసాద్, గోపిక్రిష్ణల నేతృత్వంలో పట్టణంలోని దాదాపు 25 పాఠశాలల నుండి 8,9,10 తరగతులకు చెందిన ఒక్కో విద్యార్థి చొప్పున 25 టీంలు మధ్య ఈ సైన్స్ క్విజ్ పోటీలు హోరా,హోరీగా, జరిగాయి. గౌరవాధ్యక్షులు డా " బెజవాడ రవికుమార్ ఈ పోటీలను గురించి, వివరాలను విద్యార్థులకు వివరించారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, తదితరులు ఈ క్విజ్ పోటీలను నిర్వహించారు. స్వర్ణలతను ఘనంగా శాలువాలు కప్పి, పూలమాల వేసి సత్కరిం చారు. ఉపా ధ్యాయులు మహేష్ తన కవితా చమత్కారాల తో కవితలు వినిపించారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

విరాళం అందజేత

ప్రజాశక్తి-కావలి

బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి(బీస్)కావలి కమిటీ వారు రంగా విగ్రహ కమిటీకి వారికి బీస్ సభ్యుల సహకారంతోటి 20 వేల రూపాయలు మొదటి విడతగా ఆదివారం రంగా విగ్రహ నిర్మాణానికి విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి కావలి ప్రెసిడెంట్ నాగిశెట్టి శ్రీనివాసరావు,సెక్రెటరీ బండి.కోటి చలపతిరావు, బీస్ కమిటీసభ్యులు పాశంశ్రీనివాసులు ,పర్వతా ౦డ్డి సుధాకర్, అమీరిశెట్టి హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో రంగా విగ్రహ కమిటీ దేవరకొండ శ్రీనివాసులు, ఆలా శ్రీనివాసులు, సాదు పార్థసారథి పాల్గొని విరాళాన్ని స్వీకరించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం 3 ఫిబ్రవరి 2025



మహాసభలకు హాజరైన మహిళా ప్రతినిధులు


ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

నేటి బహిరంగ సభకు తరలిరండి..

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల చివరి రోజు నగరంలో నిర్వహించే ప్రదర్శనకు, వి.ఆర్.సి క్రీడా మైదానంలో జరిగే బహిరంగ సభకు జాతీయ స్థాయి నాయకులు హాజరు కానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు 53,54 డివిజన్ సిపిఎం శాఖలు తమ శక్తి మేరకు కృషి చేయాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. ఆదివారం నగరంలోని అనీల్ గార్డెన్స్‌లో 53,54 డివిజన్ల సిపిఎం శాఖ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రదర్శనకు హాజరైయ్యే ప్రతి ఒక్కరు విధిగా డ్రస్‌కోడ్ పాటించాలని, ప్రదర్శనలో క్రమశిక్షణ పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఏబిఎం కాంపౌండ్ నుంచి పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం సెంటర్, ఆనం వారి సెంటర్, గాంధీబొమ్మ మీదుగా వి.ఆర్.సి సెంటర్‌కు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. అనంతరం జరిగే బహిరంగ సభకు ప్రజాసంఘాలు, మేధావులు, స్థానిక డివిజన్ల నుంచి స్నేహితులు తరలివచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, పి.సూర్యనారాయణ, అత్తిమూరి శ్రీనివాసులు, చిరంజీవి, ఏమేలు, 53,54 డివిజన్ల సిపిఎం శాఖ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

- సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల్లో తీర్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రచార సభల్లో రాష్ట్ర ప్రజలకు చేసిన హామీలు కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు రెండవ రోజు కార్యక్రమాలు ఆదివారం సీతారాం ఏచూరి నగర్ (అనిల్ గార్డెన్స్)లో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ ఈ మహాసభల్లో రాష్ట్రప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల గురించి చర్చలు నిర్వహించడంతోపాటు పలు తీర్మానాలు చేశామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తికావస్తున్నా 'సూపర్ సిక్స్' హామీల్లో ఒక్కటీ పూర్తిగా అమలు కాలేదన్నారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతున్నారని, వాస్తవానికి రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందన్న విషయం తెలిసి కూడా ప్రజలకు ఎందుకు హామీలు చేశారని ప్రశ్నించారు. నిజానికి రాష్ట్రం, ప్రభుత్వం రెండూ సంక్షోభంలో ఉండటం కాదు.. ప్రజలు అప్పులపాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమయంలో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, 18 ఏళ్ళు దాటిన ఆడబిడ్డలకు ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు, 50 ఏళ్ల దాటిన బిసిలకు పెన్షన్ తదితర పథకాలు అమలుతోపాటు, పట్టణాలల్లో ఆస్తిపన్ను తగ్గించే విషయం పై ఇప్పటి వరకు సమీక్షించలేదన్నారు. జూన్‌లోపల కొన్ని పథకాలు, ఆ తరువాత మరికొన్ని పథకాలు అమలు చేస్తామంటూ కాలయాపన చేయడమే కాకుండా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందన్న సాకుతో హామీలు అమలు చేయకుండా ఆలస్యం చేయడం, విస్మరించడం వంటివి చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. సూపర్ సిక్స్ తో సహా అన్ని హామీలను వేగవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకుందన్నారు. మహాసభల అనంతరం ప్రజలందరినీ కలుపుకొని దశలవారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందిలో ఉంటే కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో రాష్ట్రంలో హామీలు చేసేందుకు అవసరమైన నిధులు అడిగి, లేదా డిమాండ్ చేసి తీసుకోవాలని సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వమేమో వికసిత భారత్ అంటుందని, రాష్ట్ర ప్రభుత్వమెమో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర అంటున్నారే తప్ప 2025 సంవత్సరం సంగతి ఏమిటో ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చింది 5 ఏళ్ళు అందులో ఇప్పటికే 8 నెలలు సమయం అయిపొందని, 2029 వరకు అమలు చేసే కార్యాచరణ ప్రకటించాలన్నారు.భవిష్యత్తు 2025,26 గురించి మాట్లాడకుండా ఇతర అంశాల గురించి మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు చేసిన హామీలు అమలు చేయకపోగా ప్రజలకు చెప్పకుండా భారాలు మోపుతున్నారన్నారు. చెత్త పన్ను నిలిపేశారు సంతోషమే అయితే పట్టణంలో ఉన్న ఇంటి పన్ను ఆస్తి విలువ ఆధారంగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతప్రభుత్వం అమలు చేసిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆ ఇంటిపన్ను పెంపు అంశంపై సమీక్షిస్తామని చెప్పినప్పటికీ దానిపై ఇప్పటి వరకు మాట్లాడిన పాపాన పోలేదన్నారు. ఈ ఏడాది ఏప్రియల్‌లో ఇంటి పన్ను పెరిగే అవకాశం లేకపోలేదని,దానిపై ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆస్తిపన్ను పెంపుదల నిలిపివేయాలి, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగితే తిరిగి మళ్లీ ఇంటిపన్నులు పెరిగే అవకాశం ఉందన్నారు. టిడిపి ప్రభుత్వ పాలనలో ప్రజలపై భారాలు పెరిగాయే తప్ప ఆ పార్టీ ప్రజలకు చేసిన హామీలు అమలు చేయలేద న్నారు. ఈ విధానం గత ప్రభుత్వం అమలు చేయడం వల్లనే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గడిచిన పదిన్నర ఏళ్ల నుంచి రాష్ట్రంపట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుంద న్నారు. రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ ఉన్నప్పటికీ సాధించిందేమీ లేదన్నారు. రాష్ట్రానికి రావాల్సిన హెూదా గురించి కూటమి ప్రభుత్వం ప్రస్తావించలేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ గురించి కేంద్ర బడ్జెట్‌లో కనీస ప్రస్తావన చేయలేదన్నారు. విశాఖఉక్కు పరిశ్రమ వ్యూహాత్మకమైన అమ్మకమని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని విరమించు కుంటున్నట్లు ప్రధాని మోడి నుంచి ప్రకటన చేయించాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్మడం లేదని పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కడప ఉక్కు కూడా ఆంధ్రుల హక్కే అన్నారు. విభజన చట్టంలో కడపలో ఉక్కుపరిశ్రమ స్థాపిస్తామని ప్రకటించారని,నాలుగు సార్లు శంకుస్థాపన చేశారే తప్ప పనులు ప్రారంభించలేదన్నారు. విభజన హామీలు అమలు చేయడం పట్ల కేంద్రం నిర్లక్ష్యధోరణి అవలంభిస్తుందన్నారు. ఎన్నికలు జరగనున్న బిహార్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో పథకాలు, నిధులు కేటాయించారని, ఎపికి మాత్రం ఏమి ప్రకటించలేదని, దానిపై కుటమి ప్రభుత్వ నాయకులు కేంద్రాన్ని ఎందుకు నిలదీయలేక పోయారన్నారు. జనసేన నాయకలు ప్రజలకు ఉపయోగపడే విధానాలు అవలంభించకుండా బిజెపికి లాభం చేకూరే విధంగా వ్యవహరిస్తున్నా రన్నారు. ఎపిలోని అన్ని వర్గాల ప్రజలను,శక్తులను కూడగట్టుకోని కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి మీద పోరాటం చేస్తామని, విశాఖ ఉక్కు పరిరక్షణకు, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు , విభజన హామీలు అమలుకోసం, ప్రత్యేక హోదా కోసం పోరాటం సాగించేందుకు ఈ మహాసభల్లో తీర్మానం చేసుకున్నామన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మహాసభ అనంతరం కేంద్రం, రాష్ట్ర విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలను కలుపుకోని పోరాటాలు చేస్తామన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి, రాయలసీమ, ఉత్తరాంధ్ర వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని ప్రకటిం చారన్నారు. రాయలసీమను సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామని, వెనుకబడిన ప్రాంతాల్లో జాతీయ స్థాయి విద్యాసంస్థలు,కడప ఉక్కు పరిశ్రమ, ఉత్తరాంధ్రలో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించారే కాని ఆదిశగా ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్ర హక్కుల కోసం ప్రభుత్వం, ప్రతిపక్షం కేంద్రాన్ని నిలదీయడం లేదన్నారు.మౌనంగా ఎందుకు ఉంటున్నారు, మౌనం వీడాలన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళిక కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. స్థానిక సంస్థలు బలపడాలని, బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు పాల్గొన్నారు.


తీర్మాన ప్రతులను విడుదల చేస్తున్న బాబూరావు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు

మహాసభలో విస్తృత వైద్య సేవలు

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలో ఆపార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు విస్తృతంగా సేవలు అందించారు. ప్రతినిధులకు వైద్యం, భోజనం, చెరుకు రసం, వసతి, తదితర సౌకర్యాలను వాలంటీర్లు తమ విస్తృత సేవలను అందించారు.

ప్రజాశక్తి-నెల్లూరు

వైద్య సేవలు...

నగరంలోని అనిల్‌గార్డెన్స్‌లో జరుగుతోన్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల్లో ప్రతినిధులకు డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్లు వైద్య సేవలందించారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సుమారుగా 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభల్లో పాల్గొనేందుకు వచ్చిన వారు అనారోగ్యానికి గురైనా, వయస్సు రీత్యా రక్తపోటు, మధుమేహం తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించడంతోపాటు, బి.పి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఆదివారం రెండవ రోజు వైద్య శిబిరంలో పిపిసి వైద్యులు డాక్టరు ఫరమాన్, పిపిసి సిబ్బంది టి.కిషోర్, వంకదారి శ్రీనివాసులు, తిరులశెట్టి రమేష్, విజయ, మెడికల్ రెప్రజెంటేటివ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైద్యసేవల పట్ల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.



ప్రతినిధులకు వైద్య సేవలు అందింస్తున్న బృందం

చెరుకు రసం పంపిణీ..

నగరంలో జరుగుతోన్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల్లో పాల్గొనేందుకు నగరానికి విచ్చేసిన ప్రతినిధులకు చెరుకు రసం పంపిణీ చేశారు. కేరళ రాష్ట్రానికి చెందిన మురళీ విద్యార్థిదశలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పనిచేశారు. మంచి నాయకులుగా గుర్తింపు పొందారు. పార్టీ పట్ల అబిమానంతో తాను నిర్వహిస్తున్న వ్యాపారాన్ని పక్కన పెట్టి రెండు రోజులుగా తనతోపాటు , సిబ్బంది తీసుకొచ్చి, బయట నుంచి చెరుకు గడలు తెచ్చి అక్కడే చెరకు రసం తీసి, ప్రతినిధులకు, నాయకులకు, అందజేశారు మురళీ చూపించిన ప్రేమకు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.





నెల్లూరు రుచులు, ఆరగింపు

సిపిఎం రాష్ట్ర మహాసభల్లో ఆహ్వాన సంఘం ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేసింది. భోజన కమిటీ కన్వీనర్ ముత్యాల గురునాధం నేతృత్వంలో 16 మంది వంటగాళ్ళ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం ,రాత్రి భోజనం పూటకు వెయ్యిమంది ప్రతినిధులు, వలంటీర్లు, సిబ్బందికి సరఫరా చేశారు. సాయంత్రం టి, స్నాక్స్ అందించారు, రకరకలా వంటకాలతో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసిన భోజనం పట్ల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఆహ్వాన సంఘం నుంచి తుళ్లూరు గోపాల్ పర్యవేక్షణ చేశారు.



వలంటీర్ల విస్తృత సేవలు ... : సిపిఎం మహసభల్లో సుమారు రెండు వందల మంది వలంటీర్లు సేవలందించారు. అందులో 60 మంది మహిళా కార్యకర్తలున్నారు. బోజనం, మంచినీరు, వతసలు కల్పించారు. ప్రతినిధులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతిపక్షణం సేవలందించారు.

సుందరయ్య గ్రామంలో ఎంఎ బేబి

- గత స్మృతులతో ఉద్వేగం

ప్రజాశక్తి విడవలూరు


దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య స్వగ్రామాన్ని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ బేబీ ఆదివారం సందర్శించారు. విడవలూరు మండలం అలగానిపాడు సందర్శించేందుకు వచ్చిన ఆయనకు సిపిఎం నాయకులు ఎర్రజెండాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నినాదాలు చేస్తూ గ్రంథాలయం వరకు ర్యాలీగా తీసుకెళ్లారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి బేబీ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అలగానిపాడు గ్రామాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సుందరయ్య ఒక భూస్వామి కుటుంబంలో పుట్టి పేదల కోసం ఆస్తులను సైతం పక్కన పెట్టి ప్రజల కోసం పనిచేశారని, భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ పుచ్చలపల్లి సుందరయ్య వివాహ సమయంలో అన్ని కులాలు అన్నిమతాల వారిని పిలిచి మామేకంగా ఉండేవారన్నారు. ఏ పనిలోనూ సుందరయ్య లాభాపేక్ష లేకుండా పనిచేసేవాడని కొనియాడారు. తెలంగాణలో అనేక సమస్యలపై పోరాడిన వ్యక్తులలో అత్యంత ముఖ్యమైన వ్యక్తి సుందరయ్య అని అన్నారు. యువత సుందరయ్య మార్గంలో ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆ రోజుల్లో సుందరయ్య ఎక్కడ నుంచి ఎక్కడికైనా సైకిల్‌పై ప్రయాణం చేసేవాడిని అన్నారు. సుందరయ్య ఉన్న ఆస్తులన్నీ పేద ప్రజలకు పంచిపెట్టినాడని ఆయన స్ఫూర్తితో తిరుపయ్య ఆ రోజుల్లో తన రూ.20 లక్షల ఆస్తిని పార్టీకి రాసి ఇచ్చారన్నారు. భారతదేశంలోనే సుందరయ్య ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. తాను సుందరయ్యతో కలిసి కొంతకాలం ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా సెక్రటరీగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఏ సమస్యనైనా పరిష్కరించడంలో సుందరయ్య దిట్టని కొనియాడారు. 1975 విద్యార్థి సంఘం నాయకులతో ఢిల్లీలో ఎమర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేసి పోరాడి సమస్యను పరిష్కరించాడని జాతీయ అధ్యక్షుడు ప్రకాష్ కరత్, తాను ఆ సమావేశాలకు వెళ్లామని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో యువత పుచ్చలపల్లి సుందరయ్య మార్గంలో నడిచి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు. అలగానిపాడు గ్రామాన్ని కాలినడకగా గ్రంథాలయాన్ని సందర్శించి కొన్ని ముఖ్యమైన పుస్తకాలను చూశారు. సుందరయ్య తిరిగిన గ్రామాల్లో తిరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆయనవెంట నెల్లూరు నగర శాఖ సిపిఎం సభ్యులు రామకృష్ణ, బలరాం, సిపిఎం నాయకులు పిచ్చయ్య, పాపయ్య, అలగానిపాడు కార్యదర్శి అమర్ శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


నాయకులతో కలిసి గ్రామంలో నడుస్తూ..


గ్రంథాలయంలో పరిశీలిస్తున్న దృశ్యం


బేబీకి ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు


పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బేబి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బేబి

గిరిజన సమస్యలపై జెడ్‌పిలో గళం

- అనంతగిరి జెడ్‌పిటిసి గంగరాజు

ప్రజాశక్తి-నెల్లూరు

గిరిజన సమస్యలపై జిల్లా పరిషత్ లోగళం విప్పినట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి జెడ్‌పిటిసి వీసరి గంగరాజు తెలిపారు. సిపిఎం రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా హాజరైన ప్రజాశక్తితో గిరిజన ప్రాంత సమస్యలపై సిపిఎం తరపున చేపట్టిన ఆందోళనలు, సాధించిన విజయాలను వివరించారు. జెడ్‌పిటిసి గా గెలిచాక షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజన సమస్యలపై తెలిపారు.జడ్‌పి సమావేశంలో పలు సమస్యలను ప్రస్తావించినట్లు వెల్లడించారు. నెంబర్ 3 ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఉండే గిరిజనులకు నోటికి నూరు శాతం ఉద్యోగాలు ఇవ్వాలని జడ్‌పి సమావేశంలో ప్రస్తావించినట్లు వెల్లడించారు. 2022 లో సుప్రీంకోర్టులో ఈ జీఓను కొట్టేశాక దీనిని అమలు చేయాలని చేయాలని జెడ్‌పిలో గట్టిగా వాదించామ న్నారు. బోయ వాల్మీకులను ఎస్టీలలో చేర్చొద్దని తీర్మానం చేయించినట్లు తెలిపారు. ఐటీడీఏ పరిధిలో పనిచేసే ఎనిమిది వందల ఏడు మంది భాషా వాలంటీర్ల ఉద్యోగ భద్రత కోసం పోరాడేమన్నారు. కులం వెబ్సైట్ నుంచి తొలగించిన భగత, వాల్మీకి కొండ దొర, గౌడ కులాలను సిపిఎం పోరాటంతోనే తిరిగి ఎస్టిలుగా కొనసాగిస్తున్నారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలోని డోలి మోత రోడ్ల అభివద్ధి కోసం 60 కోట్ల తో ప్రతిపాదన తయారు చేయించి నిధులు రాబట్టడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నా యన్నారు. తాగునీరు లేని గిరిజన ప్రాంతాలకు అధికారం తీసుకెళ్లి పరిస్థితిని చూపించి జలజీవన్ మిషన్ కింద నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. పల్లె పండుగ నిధులను అల్లూరి జిల్లాలకు విస్తరించడంతో గిరిజన ప్రాంతాలకు అన్యాయం జరిగిందని చెప్పారు. ఈ నిధులు అల్లూరు జిల్లాకు కూడా కేటాయించాలని జడ్‌పి సమావేశంలో హెూం మంత్రి అనిత దష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. పంచాయతీల నిధులను దారి మళ్ళించడం వల్ల మౌలిక సౌకర్యాలు కల్పన కుంటుపడిందన్నారు. కేరళ తరహాలో గ్రామ స్వరాజ్యం అమలు కావాలంటే ఇక్కడ అదే తరహాలో నిధులు విధులు, కేటాయించి అభివద్ధి చేయాలన్నారు. గిరిజన ప్రాంత పంచాయతీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ఎప్పటికప్పుడు జడ్‌పిటిసిగా అధికారుల దష్టికి తీసుకుపోతున్నామన్నారు. కొండపురం బోకు భూములను సాగు చేసుకునే గిరిజనులకి ఫారెస్ట్ రెవిన్యూ అధికారులతో మాట్లాడి పట్టాలు ఇప్పించామన్నారు.సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాడుతుందని తెలిపారు.



బహిరంగ సభ జయప్రదాయానికి పిలుపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సోమవారం నెల్లూరు నగరంలోని విఆర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించే భారీ బహిరంగ ప్రదర్శనను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్‌నిస్సార్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటలకు ఆత్మకూరు బస్టాండ్ నుండి భారీ ర్యాలీ ప్రదర్శన ఉంటుందని, తదనంతరం సాయంత్రం నాలుగు గంటలకు విఆర్‌సి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభలో ఉపన్యాసకులుగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరాత్, ఎంఎ బేబీ, బివి రాఘవులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొంటారని, కావున కార్యక్రమానికి మండలంలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువకులు, యుటిఎఫ్ సంఘాలు, రైతులు, సిఐటియు నాయకులు, విద్యార్థులు, యువజనులు తదితరులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గయాజ్, దిలియాజ్, సలాం, ఖాజా రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం



ప్రజాశక్తి-బిట్రగుంట : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డిసిసి సభ్యులు ఎల్.సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంకెల గారడీలతో బడ్జెట్ ప్రవేశపెట్టిందని, సామాన్యుడికి ఉపయోగ పడే విధంగా బడ్జెట్ లేదని, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తే నిత్యావసర వస్తువులు ధరలు తగ్గుతాయని, సామాన్యుడిపై అధిక భారాన్ని మోపి కార్పొరేట్ సంస్థలకు గ్రీన్‌మ్యాట్ పరుస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టుకి వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ధరలు నియంత్రించడంలో విఫలమైందని తెలిపారు. ఈ బడ్జెట్లో ప్రయివేటు సంస్థల వారికి రాయితీలు, ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు సంస్థలకు దారధత్తం చేయడం, ఉపాధి హామీ పథకానికి భారీ తూట్లు విధించిందిని, ఆహార భద్రతకు నిధులు కోత విధించిందని, విద్య, వైద్య రంగాలకు భారీ కోత విధించిందని ఈ బడ్జెట్ సామాన్యుల కోసం తయారు చేసింది కాదని, కార్పొరేట్స్ సంస్థల కోసం తయారు చేసిందని విమర్శించారు.

కొనసాగుతున్న పుస్తక మహోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

వి.ఆర్. కళాశాల గ్రౌండ్స్‌లో వారం రోజుల పాటు కొనసాగే సింహపురి పుస్తక మహోత్సవం ఆదివారంతో 6వ రోజుకు చేరుకుంది. వేలాది మంది పుస్తకప్రియులు, సాహిత్యం అభిమానులు, విద్యార్థులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి ఈ పుస్తక ప్రదర్శనను సందర్శించారు. ఈ ప్రాంగణంలోని "ఆరుద్ర సాహిత్య వేదిక" మీద జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నాడు 'విద్య - పర్యావరణం', 'శరీర నిర్మాణం - ఆరోగ్యం' అంశాలపై అవగాహన సందేశాలు అందించారు. రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ శ్రీనునాయక్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. 'విద్య - పర్యావరణం' అంశంపై ప్రసంగించిన జెవివి నాయకులు ఎం.వి.చలపతి విద్య ఆవశ్యకత గురించి, నెల్లూరు తీర ప్రాంతంలో నెలకొల్పబడిన ఫ్యాక్టరీల ప్రభావం వల్ల నగర పరిసర గ్రామాల్లో తీవ్రమవుతున్న వాతావరణ కాలుష్యం గురించి తెలిపారు. ఆ తర్వాత ప్రసంగించిన ఎ.సి.సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టరు ఎస్.కె. కాలేషా బాషా ప్రకృతి ధాతృవుల నుండి జీవుల పుట్టుక, మానవ శరీర నిర్మాణం, శరీరాన్ని వ్యాధులకు గురిచేసే సూక్ష్మజీవుల ప్రభావం, ఆరోగ్య పరిరక్షణకు అందరూ తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. విశ్రాంత ఉపాధ్యాయిని పి.విజయమ్మ పప్పెట్రీ ప్రదర్శన చేశారు. చిన్నారి ధృవ కుమార్ రాజు ఆలపించిన పద్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. ఈ వేదిక మీద ప్రతిరోజూ ఏర్పాటు చేసిన సాహిత్య కార్యక్రమాలతో బాటు టెలిస్కోప్ ద్వారా అంతరిక్ష వీక్షణం, గాజుపెంకుల మీద నడవడం, విద్యార్థుల నత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్య, విజ్ఞానం, పర్యావరణంపై జెవివి కళాబందం సభ్యులు పార్వతీశం, విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, నాగరాజు ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో సాహితీ స్రవంతి, జిల్లా కార్యదర్శి పి.గోపినాథ్, జెవివి నాయకులు హరిబాబు పాల్గొన్నారు. సింహపురి పుస్తక మహోత్సవం నిర్వాహకులు కె.లక్ష్మయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు.



ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి

తరగతి గదిని ఆకర్షణీయంగా ఉంచడం ఎలా విశ్వం - మనం అంశాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే ఉపాధ్యాయులు విద్యను బోధించడంలో మరింతగా రాణించగలరని డాక్టర్ బ్రహ్మారెడ్డి పలువురు వక్తలు తెలిపారు. ఆదివారం స్థానిక షాదీ మంజిల్‌లో సీతారాంపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల చదువులు నేర్పించడంలో భాగంగా ముఖ్యంగా ఉపాధ్యాయులు తరగతి గదిని ఆకర్షణీయంగా రూపొందించడం ఎలా అనే అంశం, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించడమే మరింత అవసరమని జన విజ్ఞాన వేదిక ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, డాక్టర్ జి.సుధాకర్ రెడ్డి, షేక్ దస్తగిరిఅహ్మద్, రామిరెడ్డి పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా..

- తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి ఖాన్‌సాహెబ్‌పేట రోడ్డుపై ఆదివారం ట్రక్టర్ బోల్తాపడిన ఘటన చోటుచేసుకుంది. ఖాన్‌సాహెబ్ పేట గ్రామానికి చెందిన వెన్నపూస చెన్నారెడ్డి పొగాకు కూలీలను పొగాకు బ్యారెన్ వద్ద వదలి ఖాళీ ట్రాక్టర్‌తో వెళుండగా అదుపు తప్పి గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ఉన్న వారికి ఎలాంటి గాయాల్లేవు. సురక్షితంగా బయట పడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న డిసిపల్లి, ఖాన్‌సాహెబ్‌పేట గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.



ఎంపిడిఒ కార్యాలయానికి మరమ్మతులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎంపిడిఒ కార్యాలయాన్ని నూతనంగా మరమ్మతులు చేపట్టేందుకు సన్నాహాలు పంచాయతీరాజ్ డిఇ సిహెచ్ మణికుమార్ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్శిటీ ప్రొఫెసర్ నాగేంద్రతో పరిశీలన చేశారు. ఆదివారం స్థానిక పట్టణంలో మరమ్మతులకు గురైన మండల పరిషత్ భవనానికి నూతన హంగులు డిజైన్ చేసేందుకు ఆంధ్ర యూనివర్సిటీ నుంచి వచ్చిన ప్రొఫెసర్ నాగేంద్ర కొలతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన భవనం మరమ్మతులు చేపట్టి నాటి రూపం అలాగే ఉంచుతూ నూతన హంగులు దిద్దేందుకు అన్ని పనులు డిజైన్ చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికే భువన నిర్మాణం పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని త్వరలోనే పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరాజు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట

విశ్వనాథ రావు పేట పంచా యతీ గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1998 -99 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 25 సంవత్సరాలు చదువు పూర్తి అయినా సందర్భంలో పాఠశాల అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మధు, శివ మాట్లాడుతూ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ అందరం ఒకసారి కలిసి విద్యాబోధన చెప్పిన ఉపాధ్యాయులను సన్మానం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేశామని తెలిపారు. కార్యక్రమంలో శివయ్య, దయాకర్, విజయ శేఖర్, ప్రసన్న, శివకష్ణ, వెంకటేశ్వర్లు, వెంకయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

త్వరలో ప్రభుత్వం నిర్వహించనున్న పదవ తరగతి కామన్ ఎగ్జామినేషన్ పరీక్షలలో విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిని కె.శోభారాణి సూచించారు. ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల పరిధిలో సాంఘిక సంక్షేమశాఖ పరిధిలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ, పునఃశ్చరణ కార్యక్రమాన్ని ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాలులో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్‌డబ్ల్యుఒ కె.శోభారాణి మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శోభారాణి మాట్లాడారు. విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత



విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేస్తున్న దృశ్యం

సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చ అని తెలిపారు. విద్యార్థులకు ఎంఆర్ఆర్ కళాశాల అధ్యాపకులు కె.శ్రీనివాసులురెడ్డి వివిధ సబ్జెక్టులపై పలురకాల ఉదాహరణలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కు డిబిసిడిఎస్‌డబ్ల్యుఒ శోభారాణి సూచనల మేరకు ఎఎస్‌డబ్ల్యుఒలు బ్రహ్మానంద చారి, ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో వసతి గృహ సంక్షేమ అధికారులు సహకారంతో పరీక్ష కిట్లు అందజేశారు. పది పరీక్షల్లో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల పరిధిలో మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ.5116, రూ.3116, రూ.2116 నగదు బహుమతులను మాజీ వసతి గ్రహసంక్షేమ అధికారి ప్రస్తుతం వెంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎన్.మస్తానయ్య తన సొంత నిధులను ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఆత్మకూరు సంక్షేమ అధికారి స్పందన, రేవూరు నిరంజన్, దువ్వూరు శ్రీకాంత్, బుచ్చిలో సునీల్, కొరిమెర్ల ప్రసన్న బాయ్, ఆత్మకూర్ గర్ల్స్ స్పందన, బుచ్చిగర్ల్స్ చంద్ర మదన, ఆత్మకూరు కాలేజీ హాస్టల్ పద్మనాభ రెడ్డి, బుచ్చి శ్రీనివాసులు, చందన స్వరూప, ఉదయగిరి సహాయ సంక్షేమ అధికారి పరిధిలో రమణారెడ్డి సీతారామ పురం, రామమూర్తి నర్రవాడ, భాస్కరరావు వింజమూరు, మహ్మద్ అలీ మర్రిపాడు, కంపసముద్రం రవి, సిద్ధన కొండూరు భారతి, వార్డెన్లతో పాటు సిబ్బంది ఖాజారసూల్ కొరిమెర్ల, నాగవర ప్రసాద్, రేవూరు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పడమటి కంభంపాడులో ఆదివారం హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్, వ్యవస్థాపకులు ఆర్.వెంకట రమణారెడ్డి, 108 పైలెట్ చింతగుంట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో డిఎస్ఆర్ న్యూరోకేర్ సాకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ దువ్వూరు దయాకర్, డాక్టర్ బి.సుధాకర్ వైద్య శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్ సభ్యులు బొమ్మిళ్ళ మురళి, మస్తాన్, ఏటూరు సుధాకర్ పాల్గొన్నారు.

నేడు వికలాంగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం

సీతారామపురం ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం వికలాంగులకు ఉచిత చికిత్సలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ భాస్కరరావు ప్రకటనలో తెలిపారు. అర్హులైన వికలాంగులు ఈ క్యాంపులో పేరు నమోదు చేసుకొని వీల్‌చైర్, వినికిడి యంత్రాలతో పాటు ట్రై సైకిల్ వాహనాలతో పలు ఉపకారణాల కోసం ఎంపిక నిర్వహిస్తున్న ఎంపిక నిర్వహిస్తామన్నారు. సర్టిఫికెట్లతో రావాలన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లికి చెందిన షేక్ బషీర్ (65) అనే వ్యక్తి మద్యం సేవించి దాహంతో ఎండ తీవ్రతతో మృతి చెందిన సంఘటన పట్టణంలోని చంద్రా బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ షేక్ జిలాని తెలిపిన వివరాల మేరకు.. షేక్ బషీర్ గతంలో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో కాంపౌండర్‌గా విధులు నిర్వహించేవారు. అతనికి ఇద్దరు కుమార్తెలు, వారికి వివాహాలు అవడంతో ఒకరు అమెరికాలో స్థిరపడ్డారు. మరొకరు హైదరాబాదులో ఉంటుంది. ఈ క్రమంలో బషీర్ గతకొన్ని సంవత్సరాలుగా హైదరాబాదులోని కుమార్తె వద్ద ఉంటున్నాడు. ప్రభుత్వం అందజేస్తున్న వృద్ధాప్య పెన్షన్ కోసం ఆత్మకూరుకు 1వ తేదీన పెన్షన్ తీసుకుని తిరిగి హైదరాబాద్‌కు వెళ్తూ ఉండేవాడు. ఈ సందర్భంలో శనివారం ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న ఎస్ఐ జిలానీకి తన సిబ్బందితో ఘటన స్థలంలో పరిశీలించి తొలత అనుమానాస్పద మృతిగా గుర్తించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. ఆదివారం విచారణ చేసి ఎండ వేడిమికి అధికమద్యం సేవించడంతో బషీర్ మృతి చెందినట్లు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నంలో జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సందర్శించారు. ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డికి జనసేన నాయకులు పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తగిన మందులను అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గుండాల మాధవ రెడ్డి, షంషుఉర్, వెంకీ, అశ్వక్, ఖలీల్, నాయబ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక షాదీమందిర్ ఆవరణంలో చలో హైదరాబాద్ కార్యక్రమం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు బకీరు, జాషువా, బెజవాడ బాలగురవయ్య మాట్లాడుతూ లక్షల డప్పులు, వేలగొంతుల పోస్టర్లను ఆవిష్కరించి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నియోజకవర్గం లోని ప్రతి గ్రామ పంచాయతీ నుండి గ్రామంలోని వీధులో కుటుంబాలు వారిగా వేలాదిగా తరలి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు గ్రామంలో వెలసిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం చినజీయర్ స్వామి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆయనకు ఆలయ ధర్మకర్తలు పెండ్యాల సూర్యనారాయణ అమ్మాజీ దంపతులు ఘన స్వాగతం పలికారు. రామాపురం గ్రామానికి చెందిన పోక గాంధీ రత్నమ్మల పెద్ద కుమారుడు పోక మాల్యాద్రి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు రూ.5లక్షల విలువ చేసే ఆర్ఒ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. దాతలు పోక మహేశ్వర రావు, పోక మోహన్ రావు, సుభాషిణిలను చినజీయర్ స్వామి అభినందించారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-వింజమూరు

ఎబిఆర్ఎస్ఎం అనుబంధ సంఘమైన ఎపి ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆధ్వర్యంలో ఆదివారం వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు సిల్వర్ జూబ్లీ మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్‌డిఒ మాజీ చైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారులు డాక్టర్ గుండ్రా సతీష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థుల్లో ఉన్న ప్రత్యేక ప్రతిభా పాఠవాలు గుర్తించి వారికి తగిన శిక్షణను ఇచ్చి వారిని ఉన్నత లక్ష్యాల వైపు మళ్లించే బాధ్యత ఉపాధ్యాయులదే అని, ఈ దిశగా ఉపాధ్యాయ సంఘం కృషి చేయాలని కోరారు. నేడు దేశంలోని ప్రతిష్టాత్మకమైన అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోకు నేతృత్వం వహించిన వారు, శాస్త్రవేత్తలుగా పని చేస్తున్న ఎంతో మంది గ్రామీణ ప్రాంతాల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని వచ్చిన వారేనని తెలిపారు. తనతో సహా డాక్టర్ అబ్దుల్ కలాం, డాక్టర్ కస్తూరి రంగన్, డాక్టర్ నారాయణ, మొదలైన వారందరూ కూడా ఈ కోవకే చెందుతారన్నారు.



గత పది సంవత్సరాలలో దేశంలో విద్య, వైద్యం, గృహ, వ్యవసాయ, రక్షణ, శాస్త్రసాంకేతిక రంగాలలో ఎంతో ప్రగతిని సాధించిందని ముఖ్యంగా రక్షణ రంగంలో అవసరమైన పరికరాలను విదేశాల నుండి దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నేడు ప్రపంచంలోని అనేక దేశాలకు ఎగుమతి చేసుకునే స్థాయికి చేరిందన్నారు. కరోనా విపత్తులో భారత దేశంలో తయారుచేసిన వ్యాక్సిన్ ప్రపంచంలోని దాదాపు 153 దేశాలకు ఎగుమతి చేశారని తెలిపారు. తద్వారా దేశంలోని డాక్టర్లు, శాస్త్రవేత్తల ప్రతిభా పాఠవాలు ప్రపంచానికి తెలిశాయన్నారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న ఎపి ఉపాధ్యాయ సంఘం ఎంతైనా అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల్లో ఎక్కువ మంది ఉత్తీర్ణులయ్యే విధంగా ప్రత్యేక శిక్షణ అందించాలని ఉపాధ్యాయులను కోరారు. మాజీ ఎంఎల్ఎ కంభం విజయ రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఆపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా టాలెంట్ టెస్ట్‌కు దాదాపు 500 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో మొదటి పది స్థానాలలో నిలిచిన విద్యార్థులకు డాక్టర్ జి.సతీష్ రెడి, కాకర్ల సురేష్, కంభం విజయరామిరెడ్డి నగదు బహుమతులను అందజేశారు. సమావేశంలో ఎబిఆర్ఎస్ఎమ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి, డాక్టర్ మాసిలామని, ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి వెంగయ్య, జిల్లా అధ్యక్షులు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, వింజమూరు మండల ఆపస్ నాయకులు గోపిరెడ్డి మాధవ, మందాడి శ్రీనివాసులు రెడ్డి, చలమయ్య, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, పులిమి వెంగళరావు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

ఆత్మకూరులో 'మంచి మాట'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరులో గ్రంథాలయ ఆవరణలోని తెలుగు భారతి సేవాసమితి సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన మంచిమాట కార్యక్రమంలో భాగంగా "యశోద నవ్వింది" అనే అంశంపై ప్రధాన వక్తగా సమితి గౌరవ సలహాదారు వెలిశెట్టి నారాయణ రావు ఉపన్యసించారు. దేవదత్తుడు, గౌతమ బుద్ధుడు ఇద్దరి మార్గాలు పూర్తిగా విభిన్నంగా ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు సోమవరపు సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి పెద వేంకటరెడ్డి, గౌరవాధ్యక్షులు అంకిన పల్లి గోవిందరెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారు ఎస్ వి రమణయ్య, సోమవరపు యానాదిరెడ్డి, కెవి శేషారెడ్డి, ఆర్థిక కార్యదర్శి ఒమ్మిన సుబ్రమణ్యం, ప్రచార కార్యదర్శి కలిశెట్టి రవీంద్ర కుమార్, ఉపాధ్యక్షులు ఎ.నారసింహా రెడ్డి, ఎం.పెంచలరెడ్డి, ఓంకారం శ్రీనివాసరాజు,కృష్ణయ్య, సుబ్బారెడ్డి పాలొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నంలో వెలసి ఉన్న శ్రీ చాముండేశ్వరీ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కుంభాభిషేకంలో ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ వీక్షించారు.

నిబంధనలకు విరుద్ధంగా "వాటర్" బేస్..!



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ భవనాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అక్ర మ కట్టడాలపై దృష్టి పెట్టి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడం ప ట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కుల నుంచి భారీగా ముడుపులు అందుతుండడం వల్లే అక్రమా ర్కులు మరింతగా రెచ్చిపోతున్నారన్న ఆరోపణలు విని పిస్తున్నాయి. నిబంధనలకు తిలోదాకాలిచ్చి చేపట్టిన భారీ అక్రమ భవనాల గురించిన వివరాల్లోకి వెళితే... మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనంతపురం గ్రామ పరిధిలోని తాపర్ వాటర్ బేస్ లిమి టెడ్ అనే రొయ్యల పాలనా సంస్థలో ఎటువంటి అనుమతులు లేకుండా కోట్ల రూపాయల విలువైన భారీ భవ న నిర్మాణాలు చేపట్టడం జరిగింది. పంచాయితీ అను మతులు లేకుండా పెద్ద పెద్ద భవన నిర్మాణాలు చేపట్టిన ప్పటికి సంబంధిత శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. బరితెగించి చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు పంచా యితీ కార్యదర్శి నోటీసులు జారీ చేసినప్పటికీ వాటర్ బేస్ యాజమాన్యం బేఖాతర్ చేయడం గమనార్హం. అ నుమతులు తీసుకోకుండానే భవన నిర్మాణం చేయడం, ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ భవన ని ర్మాణం జరిగిన అధికారులు పట్టించుకోకపోవడంపై ము డుపులు చెల్లిస్తే ఎక్కడైనా అనుమతులు లేకుండానే ని ర్మాణాలు చేసుకోవచ్చు అనే చర్చ స్థానికంగా వినిపిస్తోం ది. వాటర్ బేస్ పరిధిలో అక్రమ నిర్మా ణాలకు అంతులేకుండా పోతోంది. నిబంధనలు పాటించకుండా భవ నా లు నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్ర జలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బహుళ అంతస్థు లు నిర్మిస్తున్నారు. అనుమ తులు ఒకదానికి తీసుకుం టూ నిర్మాణాలు మరో విధంగా చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ అను మతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్య లు తీసుకోవాలని ప్రభుత్వాలు చెపుతున్నప్పటికీ అధి కారులలో మాత్రం కదలిక కనిపించడం లేదు. అధికారు లు పట్టించుకోకపోతుండడంతో అక్రమ కట్టడాలు ఇం కాకొన సాగుతూనే ఉన్నాయి. ఇదంతా చూస్తుంటే అధి కారులు అక్రమార్కులతో కుమ్మక్కయ్యారన్న అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ కట్టడాలతో ప్రభు త్వ ఖజానాకు గండి కొడుతున్న వాటర్ బేస్ యాజమా న్యంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇంకా నిద్ర మత్తులో తూగుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు జో క్యం చే సుకొని అక్రమ కట్టడాలతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వాటర్ బేస్ యాజమాన్యంపై చర్యలు తీ సుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర విద్యార్థి సంఘం లో (ఎవిఎస్) బుచ్చి పట్టణ వాసులు చోటు తగ్గించుకున్నారు.జనవరి 31వ తేదీ, ఫిబ్రవరి 1వ తేదీలలో విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర, జిల్లా నూతన బాధ్యతల నియామకం జరగగా బుచ్చిరెడ్డిపాలెం పట్టణానికి చెందిన సింధూర్ సావంత్‌ను రాష్ట్ర లా సెల్ కన్వీనర్‌గా, దువ్వూరు గ్రామానికి చెందిన వినయ్ కుమార్ ను రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు అశోక్ రెడ్డి ఇరువురిని నియమించారు.

ఈ సందర్భంగా లా సెల్ కన్వీనర్, సోషల్ మీడియా కన్వీనర్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చినందుకు విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లాలో ఆంధ్ర విద్యార్థి పనిని మరింత ముందుకు సాగేందుకు కృషి చేస్తామన్నారు. సంస్థ తీసుకుని ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉండి సంస్థకు సహకరిస్తామన్నారు. ఇంతటి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు అశోక్ రెడ్డి కి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. బుచ్చిరెడ్డిపాలెం వాసులకు రాష్ట్ర కమిటీ లో బాధ్యతలు రావడం పట్ల విద్యార్థుల సంఘం నాయకులు, విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆరోగ్య రంగంపై బడ్జెట్ కేటాయింపు పెంచాలి

ప్రజారోగ్యవేదిక అధ్యక్షులు డాక్టరు ఎం.వి.రమణయ్య

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి నిధుల కేటాయింపు మరింత పెంచాల్సిన అవసరం ఉందని ప్రజారోగ్య వేదిక అధ్యక్ష, కార్యదర్శులు డాక్టరు ఎం.వి.రమణయ్య, టి.కామేశ్వరరావులు విజ్ఞప్తి చేస్తూ ఆదివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రం ఆరోగ్య బడ్జెట్ కేటాయింపులో కోత విధించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదికలో జిడిపి 6 శాతం కంటే తక్కువ ఉందని పేర్కొందన్నారు. ఆరోగ్య బడ్జెట్ పెంచేందుకు ప్రభుత్వం తన నిబద్ధతను పేర్కొన్నప్పటికీ కేటాయింపు అంచనాలను , దేశ ఆరోగ్య వ్యవస్థ అత్యవసర అవసరాలను అందు కోవడంలో వైఫల్యం చెందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పెరుగుతున్న జేబు ఖర్చు , బలహీనమైన ప్రజారోగ్య వ్యవస్థలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, బడ్జెట్ కేటాయింపు గణనీయంగా పెంచా ల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ప్రభుత్వానికి కోరుతున్నట్లు తెలిపారు.



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కావలి

సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మానవాళికి ప్రమాద కరమని లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వినియోగ నిషేధ చట్టంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. సమాజంలో యువత నల్లముందు, గంజాయి, బ్రౌన్ షుగర్ వంటి మత్తు పదార్థాలను సేవించడం వలన యువత నిర్వీర్యం అవుతుందని ఆవేద వ్యక్తం చేశారు. వివేకానందుని బోధనల ప్రకారం ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగినఆరోగ్యవంతమైన యువత ఈ సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ఈ మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే దుష్ఫలితాలపై యువతకు అవగాహన పెంచాలని పౌరు సమాజాన్ని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



మాలకొండారెడ్డి

నెల్లూరులో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు

పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ముత్తుకూరు రోడ్డు, ఆత్మకూరు బస్టాండ్, శెట్టిగుంటరోడ్డు, తదితర ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాంగా ఉంది. పారిశుధ్య మెరుగునకు కృసిచేయాలని పలువురు కోరుతున్నారు.

నేడు సిపిఎం మహా సభ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సిపిఎం 27 వ రాష్ట్ర మహాసభలలో భాగంగా ఈ నెల 3వ తేదీ మధ్యాహ్న 3గంటలకు ఆ త్మకూరు బస్టాండ్ నుండి విఆర్ కళాశాల వరకు భారీ ప్రదర్శన అనంతరం, గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సి ఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు తెలిపారు. ఆదివారం మండలంలోని నరు కూరులో వారు మాట్లాడుతూ భారీ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. మండలంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో కార్మికులు, పరిధిలోని అన్ని శాఖల సభ్యులు మండల కమిటీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్మికులు, పాల్గొన్నా రు.



సన్మానిస్తున్న దృశ్యం

సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ బోర్డ్ మెంబర్‌గా 'గద్దె'వేణు

ప్రజాశక్తి-కావలి

సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ బోర్డ్ మెంబర్ గా ఉదయగిరి నియోజక వర్గం జలదంకి మండలం, కేశవరం గ్రామానికిచెందిన గద్దెవేణుమాధవ్ యాదవ్ నియమించబడ్డారు. దీంతో ఆయన ఈపదవి రావడానికి కారణమైన రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ఆయన కుమారుడు ఆర్ అరుణ్ కుమార్ లను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఆదివారం శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన గతంలో బిసి యువజన సంఘం లో పనిచేసి ఉన్నారు. ప్రస్తుతం బీసీ లిబరేషన్ టైగర్ ఫోర్స్, జాతీయ అద్యక్షుడుగా నియమిం చబడ్డారు. ఈ పదవి రావటానికి కారణమైన గురుతర్యులు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని తెలిపారు. ఆయన అందించిన సహకారం ఎప్పటికి మరువలేనని తెలిపారు. ఇంత పెద్ద భాధ్యతను కృతనిశ్చయంతో పనిచేసి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య గౌరవం తగ్గకుండా చూసు కుంటానని తెలిపారు.



ప్రారంభిస్తున్న దృశ్యం

పలు కార్యక్రమాల్లో ఎంఎల్ఎ హాజరు

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కావలి ముసునూరు ఆటోనగర్ లో టిడిపి నాయకుడు గాదంశెట్టి వేణుగోపాల్ ఎలక్ట్రికల్ ఆటోషోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుడు కొనుగోలు చేసిన ఆటోను అయన నడిపి, తాళంను సొంత దారుడికి అందజేశారు.కావలి పట్టణానికి చెందిన లాయర్ పొట్లూరు శ్రీనివాసులు సోదరుని కుమార్తె లక్ష్మీ సౌమ్య వివాహ కార్యక్రమం కేవిఆర్ కన్వెన్షన్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తో పాటు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు భారీ ర్యాలీ, బహిరంగ సభ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నేటితో ముగియనున్నాయి. మూడ్రోజులపాటు నగరంలోని సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్)నగర్‌లో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నేడు నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, ఎంఎ బేబి, బివి రాఘవులతోపాటు, ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శవర్గ సభ్యులు ఎంఎ గఫూర్, డి . రమాదేవితోపాట ఆపార్టీ సీనియర్ నాయకులు పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు

సిపిఎం నేత బృందాకరత్ రాక

స్థానిక రైల్వేస్టేషన్ సమీపం వద్ద ఆత్మకూరు బస్టాండ్ నుంచి భారీ ర్యాలీ జరగనుంది. ఎబిఎం కాంఫౌండ్ వద్ద రెడ్‌షర్ట్ వలంటీర్లు బయల్దేరుతారు. ప్రదర్శన అగ్రభాగాన నేతలు , 27వ రాష్ట్ర మహాసభలకు సూచకంగా 27 మహిళలు ఎర్రచీరలు, అరుణపతాకాలతో ర్యాలీలో పాల్గొననున్నారు. తరువాత డప్పులు, కోలాట దళం, విచిత్ర వేషదారణలు, తెనాలి బ్యాండ్, డిజేలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఉత్సాహపూరితంగా ర్యాలీ నిర్వహించడానికి ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లాతోపాటు, ప్రకాశం, చిత్తూరు, కడప, తిరుపతి, నుంచి పెద్ద ఎత్తున సిపిఎం నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారు. ప్రదర్శన ఆత్మకూరు బస్టాండ్ నుంచి బోసుబొమ్మ, సుందరయ్య బొమ్మ, ఎసి సెంటర్ , గాంధీబొమ్మ, మీదుగా ట్రంకురోడ్డు నుంచి విఆర్‌సి మైదానం చేరుకుంటుంది. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో నేతలు ప్రసంగించనున్నారు.

వేదిక ప్రత్యేక ఆకర్షణ

నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానం (మల్లు స్వరాజ్యం) వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదిక ప్రత్యేక ఆకర్షణగా కనిపి స్తోంది. ప్రత్యేక కళాకారులు శ్రమించి దీనిని బారీగా సెట్టింగ్‌లతో ఏర్పాటు చేశారు. కేరళ తరహా అద్భుత వేదికను వేదిక సిద్ధం చేశారు. భారీగేట్లు, ప్రతినిధులకు, మీడియా తోపాటు ర్యాలీని నిర్వహించడానికి వలంటీర్లు సిద్ధం చేశారు. 47 సంవత్సరాల తరువాత జరుగుతోన్న 27వ రాష్ట్ర మహాసభలు గుర్తుండిపోయేలా ఆహ్వాన సంఘం బహిరంగ సభ , వేదిక నిర్వహిస్తున్నారు.



విఆర్‌సి గ్రౌండ్‌లో జరగనున్న బహిరంగ సభ ఏర్పాట్లును పరిశీలిస్తున్న నాయకులు

ఉత్సాహం.. ఉత్తేజం..

సిపిఎం
27వ రాష్ట్ర మహాసభలు
ఉత్సాహంగా.. ఉత్తేజంగా సాగుతున్నాయి..
మూడు రోజుల మహాసభ నేటితో ముగియనుంది. రెండు రోజులపాటు జరిగిన సభలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులు వివిధ ప్రజా సమస్యలపై చర్చలు జరిపారు. మూడేళ్లపాటు జరిగిన ఉద్యమాలపై సమీక్షించారు. భవిష్యత్తులో చేపట్టనున్న ఉద్యమాలపై కార్యాచరణ రూపొందించనున్నారు.






ఎంఎ బేబితో మహిళా వలంటీర్లు



బివి రాఘవులు,
మధు మాటామంతీ..






డాక్టర్ రమేష్‌బాబు



ఉన్నం వెంకటేశ్వర్లు (వి.వి) రచించిన 'నెల్లూరు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర' పుస్తకాన్ని పి మధుకు అందజేస్తున్న వలంటీర్లు



చర్చల్లో మాట్లాడుతున్న
మాదాల వెంకటేశ్వర్లు



నేడు జరిగే బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు



చర్చల్లో పాల్గొన్న సతీష్



మహాసభలో సోషల్ మీడియా కేంద్రం



చర్చల్లో పాల్గొన్న ఎం పుల్లయ్య